విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ఇచ్చిన హామీలను నెరవేర్చినవారే నాయకులు:కాకాని

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఇచ్చిన మాట నెరవేర్చినవాడు నాయకుడని, నెరవేర్చని వాడు మోసగాడు అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, సహకార శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మండలంలోని గోవింద రెడ్డి పాలెంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి నిధులతో సమరత సేవ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలతో మంజూరైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు తాము అధికారులకు వచ్చాక మత్స్య కార్యతర ప్యాకేజీని మండలంలోని ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారునికి ప్యాకేజీ ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చర్చించి ఇచ్చిన మాట ప్రకారం నిధులను మంజూరు చేసి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే మరో 1200 మందికి వివిధ కారణాలవల్ల ఆలస్యం జరుగుతుందని వారికి కూడా త్వరలో ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తాను మంత్రి స్థాయికి ఎదగడానికి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలేనని, ప్రతి కుటుంబానికి పెద్ద బిడ్డగా ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం లో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో అనేక దేవాలయాలను నిర్మించడం జరుగుతుందన్నారు. తొలుత ఎస్సీ, ఎస్టి కాలనీలలో ఆలయాల నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆశ ఉంటుందని అయితే పేదవాళ్ల తమ ఆశలు నెరవేర్చుకునేందుకు అనేక అవస్థలు పడుతుంటారని అలాంటి వారికి ముందుగా సాయం చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, మునుకూర్ రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు జనార్దన్ రెడ్డి, కోదండరామిరెడ్డి, స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ లు కృష్ణవేణి, మస్తానమ్మ, స్థానిక నాయకులు మస్తాన్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: జిల్లాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను పది రోజుల్లోగా భర్తీ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నూతన ముఖ్య కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వారు శుక్రవారం ఉదయం తొలిసారిగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఖాళీ పోస్టుల భర్తీ, విద్యా వైద్యం, పేదలందరికీ ఇళ్ల భూసేకరణ, ధాన్యం సేకరణ, వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, స్పందన కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను ముఖ్యంగా జిల్లా అధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు పది రోజుల్లోగా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలందరికీ ఇళ్లు చాలా ముఖ్యమైన కార్యక్రమమని, నిర్దేశిత లక్ష్యం మేరకు గృహ నిర్మాణ పనులు పూర్తి చేసి ఈ నెలలో ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామ సర్పంచ్ ఎంపీపీ జడ్పిటిసి తదితర స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నుండి ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ల వరకు ఎవరైనా సరే అందరిని గౌరవించాలని వారి అభ్యర్థనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమయ్యే భూసేకరణ కార్యక్రమాన్ని సజావుగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు, భవనాలు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాథ్, నగర కమిషనర్ హరిత, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, డిపిఓ ధనలక్ష్మి, డిఆర్డిఏ డ్వామా, మెప్మా, హౌసింగ్ హౌసింగ్ పీడీలు కే సాంబశివారెడ్డి, వెంకటరావు, రవీంద్ర, నాగ రాజు, జెడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యుఎస్ పంచాయత్ రాజ్ విద్యుత్ శాఖల ఎస్ఈలు రంగవర ప్రసాద్, అశోక్ కుమార్, వెంకటసుబ్బయ్య, డీఈవో సుబ్బారావు, సిపిఓ సాలెం రాజు, సర్వ శిక్ష ఏపీసి శ్రీమతి ఉషారాణి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు వెంకటరామిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ఓటుహక్కు గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించుటకు బి ఎల్ ఓ లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ముత్తుకూరు మండలం మొల్లూరు గ్రామ సచివాలయంను జిల్లా కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న విద్యా దీవెన పథకంలో లబ్దిదారుల వివరాలు కనుగొని, వారి వారి అకౌంట్లలో జమ అయినదీ లేనిదీ విచారించారు. సచివాలయాల్లో అందుబాటులో ఉన్న హౌస్ హోల్డ్ డేటా తో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. 18 ఏళ్ళు దాటిన యువత ను ఓటరుగా నమోదు చేయించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. డిశంబర్ 3, 4 తేదీల్లో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో ఓటరు నమోదు ప్రక్రియలో విధిగా పాలుపంచుకోవాలన్నారు. సచివాలయ పరిధిలోని అర్హత గల వారికి ఆరోగ్యశ్రీ కార్డులు అందచేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు క్రమశిక్షణతో బాధ్యతగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నాబత్తిన కృష్ణవేణి, తహసీల్దార్ మనోహర్ బాబు, ఎంపిడివో ప్రత్యూష పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌కు అధునాతన బ్రేకర్ ఏర్పాటు



విశాలాంధ్ర-ఉలవపాడు: ఉలవపాడు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో టౌన్ ఫీడర్ కు అధునాతన టెక్నాలజీ గల నూతన బ్రేకర్ ను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగినదని స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ నరసింహారావు మాట్లాడుతూ గతంలో ఉన్న ఉలవపాడు టౌన్ ఫీడర్ బ్రేకర్ అకస్మాత్తుగా చెడిపోయి, మరమ్మతులకు కూడా అనుకూలంగా లేకుండా పోయింది. దీనితో ఏడు లక్షల వ్యయంతో నూతన టెక్నాలజీ గల అధునాతన బ్రేకరును యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి పట్టణ వాసులకు నిరంతర కరెంటు సరఫరాకు ఏర్పాట్లు చేయడం జరిగినదన్నారు. అంతేకాకుండా వర్షం పడిన సమయంలో తరచూ విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతూ ఉండటంతో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఉలవపాడు వెలుపల (మన్నేటికోట బైపాస్ వైపు) పలు ప్రాంతాల్లో పింగానీ ఇన్సులేటర్లను తీసివేసి, వాటి స్థానంలో అధునాతన పాలిమర్ ఇన్సులేటర్లను కూడా అమర్చడం జరిగినదని ఏఈ ఏ సందర్భంగా తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన నూతన బ్రేకర్ ఏర్పాటు చేయుటకు సహకరించిన ప్రతి ఒక్క సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నాని ఏఈ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఏఈ సురేష్ , లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , లైన్ మ్యాన్ రాజా మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఇదేం కర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర - రాపూరు: తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, వేంకటగిరి నియేజక వర్గ ఇ న్చార్జి కురుగొండ్ల రామకృష్ణ అద్వార్యా నవెంకటగిరి పట్ట ణంలో ఎస్ ఆర్ ఎల్ కళ్యాణ మండపం నందు మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇ న్చార్జిలు,బూతు కన్వీనర్లు, మరియు నియేజక వర్గ ముఖ్య నాయకులతో, పార్టీ అఫీషయ ల్ టీం తో శుక్రవారం ఇదేం కర్మ- మన రాష్ట్రానికి "అనే కార్యక్ర మం పై అవగాహన సదస్సు ని ర్వహించడం జరిగిందని రాపూ రు మండల తెలుగుదేశం అధ్య క్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి తెలియజెసారు. ఈ కార్యక్రమం లో రాపూరు మండలం నుండి పార్టీ అధ్యక్షులు దందోలు వెంక టేశ్వర్ల రెడ్డి, తిరుపతి పార్లమెంటు చీర్స్ ప్రతినిధి మరియు రాపూరుక్లస్టర్-4ఇన్చార్జినువ్వుల శివరామకృష్ణ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగల్ల రత్నయ్య ,తిరుపతి పార్లమెంటు మైనారిటీ ఉపాధ్య క్షులు షేక్ ముక్తార్, రాపూరు మండల మహిళా అధ్యక్షురా లు రమణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచల య్య, మండల తెలుగుయువత అధ్యక్షులు లక్కాకుల భాస్కర రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కంటే రమణయ్య ,మరియు అన్ని యూనిట్ ఇన్చార్జీలు, బూతు కన్వీనర్లు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దోచుకొని దాచుకోవడమే వైసీపీ నేతల లక్ష్యం : ఇంటూరి నాగేశ్వరరావు , దివి శివరాం

విశాలాంధ్ర-వలేటీవారిపాలెం: వైసీపీ నేతలు ప్రజల సొమ్మును దోచుకు తింటున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. లింగసముద్రం మండలం పెదపవని గ్రామంలో, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి 420 టీం ను చూసి పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని, తమకు వాటాలిస్తేనే పరిశ్రమలకు అనుమతులు ఇస్తామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో దుల్హన్, ఆదరణ, రంజాన్ తోఫా, షాది ఖానాల నిర్మాణం లాంటి గొప్ప పథకాలను అమలు చేశారన్నారు. అలాగే ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి భారీగా నిధులు కేటాయించి ముస్లింలకు రుణాలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు మేలు కలిగేలా ఒక్క పథకం కూడా తీసుకురాలేదన్నారు. ప్రజలు ఈ వాస్తవాలన్నీ గుర్తు చేసుకుని తెలుగుదేశం పార్టీని ఆదరించాలని నాగేశ్వరరావు కోరారు. దివి శివరాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గ్రామంలోకి వచ్చిన నేతలకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నాయకులు అందరూ ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఏ అంశాల ద్వారా వారు ఇబ్బందులు పడుతున్నారో, వాటిని నోట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, స్థానిక నాయకులు నారిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ నరసింహారావు, రావెళ్ళ మాలకొండయ్య, ధనం మధు, నీలం మాధవరావు, రాఘవేంద్ర, దారా డేవిడ్, వినయ్, షేక్ నాయబ్, షేక్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మద్దెల రామారావు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య, నాయకులు సోంపల్లి మనోహర్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, యలవల మాధవ, సుబ్బులు నాయుడు కూరపాటి శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోండి:తాసిల్దార్

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: మండలంలోని అర్హులైన యువకులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ సుభద్రమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేశ ఎన్నికల అధికారుల, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒకటి 10 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కు కొరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల మూడు నాలుగు తేదీలు అనగా శని ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలు ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులందరూ కేటాయించిన తేదీల్లో ఆయా కేంద్రాల్లో ఉండి ఓటర్లను నమోదు చేయాలని కోరారు. ఫారం ఆరుద్వారా ఓటు నమోదు, ఫారం 7 ద్వారా ఓటు తొలగింపు, ఫారం 8 ద్వారా ఓటర్ లిస్టులో సవరణలు చేసుకో వచ్చున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ఓవెల్ 14 స్కూల్లో నాలుగవ తరగతి చదివిన విద్యార్థినికరి జరిగిన అన్యాయంపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రేపు అంబేద్కర్ భవన్లో దళిత విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని జరిగిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అరవ కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటన జరిగి దాదాపు 20 రోజులు కావస్తున్న ఇంతవరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదు దీనిపై పోలీసులు సమాధానం చెప్పాలని దళితులంటే అంత అలుసా అని పోలీసులను ప్రశ్నించారు దీనిపై రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అదేవిధంగా దీనికి అంతటికి ప్రధాన బాధ్యులైన కరెస్పాండెంట్ వేణుని ఎఫ్ఐఆర్లో చేర్చడంతో పాటు ఏ టు ఏ త్రిలుగా ఉన్నటువంటి ప్రిన్సిపాల్ ప్రైమరీ ఇన్చార్జిలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయి నవ్యాంధ్ర విద్యార్థి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలా మోహన్ హ్యూమన్ రైట్స్ నాయకులు కే సంజయ్ చంద్ర పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలి:కలెక్టర్

విశాలాంధ్ర-ముత్తుకూరు: అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ఒక వ్యక్తి ఒక మొక్క నాటాల జిల్లాలో ప్రణాళికలు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు తెలిపారు. శుక్రవారం జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్ట్ లో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీ కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం ఒక్క రోజులోనే 1000 మొక్కలు నాటడం విశేషం అన్నారు. జిల్లాలో ఏడాదికి 26 లక్షల మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల ప్రాంగణాల్లో పిల్లల తల్లిదండ్రుల చేత మొక్కలు నాటించాలన్నారు. కోర్టుకి రాగానే జిల్లా కలెక్టర్కు పోర్టు యాజమాన్యం తన స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు మోహిత్ శశాంక్, గణేష్ శర్మ, అశోక్ కుమార్ మిశ్రా, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయించండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నగర పాలక సంస్థ పరిధిలో జనాభాకు తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని కమిషనర్ హరిత తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఓటర్ల నమోదుపై బూత్ లెవెల్ అధికారులుగా నియమితులైన సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమీక్షలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్లు - జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓటర్ల నమోదు, వివిధ క్లయిముల పరిష్కారం, గత ఓటర్ల జాబితాతో నేటి జాబితా పోలిక, యువ ఓటర్ల తగ్గుదలను భర్తీ చేసేందుకు తీసుకోవలసిన చర్యలను చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో ఓటర్లు - జనాభా నిష్పత్తిలో 50 వేల ఓటర్ల తేడా ఉందని, స్పెషల్ కాంపెయిన్ ప్రోగ్రాం ద్వారా దానిని త్వరితగతిన సరి చేయనున్నామని తెలిపారు. జనాభాకు తగ్గట్టుగా ఓటర్లు నమోదుకై ప్రజలను చైతన్యపరిచి 18 సంవత్సరాలు దాటిన అర్హులందరూ ఓటర్లుగా నమోదు అయ్యేందుకు కృషి చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో పెండింగులో ఉన్న 6,7, 8 క్లైయిమ్ ఫారాలను నిర్ణీత గడువులోగా సచివాలయ కార్యదర్శులు పరిష్కరించాలని, బూత్ స్థాయి అధికారుల సేవలను అన్ని విధాల వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. జనాభాకు తగ్గట్టుగా ఓటర్లను నమోదు చేసేందుకు ఇంటింటి సర్వే డేటా వివరాలు ఆధారంగా క్లెయిమ్ 6 ఫారం లను పెద్ద ఎత్తున సేకరించాలని కమిషనర్ సచివాలయ సెక్రటరీలను ఆదేశించారు. ప్రతిఒక్క బి.ఎల్.ఓ 200 మంది నూతన ఓటర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర తహసిల్దార్ నిర్మలానంద బాబా, సెక్రటరీ హేమావతి, ఈడిటి శైలజ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసన్నకు ప్రజల ఆదరణ మెండుగా ఉంది:వైసీపీ కోవూరు ఇంచార్జి బాలచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-కోవూరు: కోవూరు నియోజకవర్గం లో ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో ప్రసన్న కుమార్రె డ్డికి అత్యదిక మెజారిటీని ప్రజలు ఇస్తారని ఇక్కడ ప్రజల్లో నల్లపరెడ్డికి ఆదరణ ఉందని వైసీపీ కూడ అండగా ఉంటుంది అని కోవూరు నియోజకవర్గం వైసీపీ ఎన్నికలు ఇంచార్జి దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. లేగుంటపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన గడప. గడప ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నతో కలిసిన సందర్భంగా మాట్లాడారు. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమంను బాల చంద్రా రెడ్డి పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈయన వెంట రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ కలత్తూరు శేఖర్ రెడ్డి, రాష్ట్ర రైతులు విభాగం ప్రధాన కార్యదర్శి కళత్తూరు రామ్మోహన్ రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ దబ్బాల శ్రీమంతరెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ గండవరం సురేష్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మెన్ ఓడూరు రమణారెడ్డి, వైసీపీ నాయకులు తిరుమూరు రవి రెడ్డి, కోవూరు మండలం వైసీపీ నాయకులు అత్తిరాల అనూప్ రెడ్డి, కవర గిరి ప్రసాద్, డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ తదితరులు ఉన్నారు.

రామతీర్థంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-విడవలూరు: విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో ఇదేమి ఖర్మరా మన రాష్ట్రానికి అనే కార్యక్రమం, కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, పోలంరెడ్డి దినేష్ రెడ్డి నాయకత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గంలో ఇసుక ఇసుక మరియు గ్రావెల్ మాఫియా అరాచకంగా మారిందని ఈ ప్రభుత్వంలో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర లభించక అప్పులలో కూరుకు పోయారని, పరుగు రాష్ట్రాల నుంచి మద్యం పది రూపాయలకు తీసుకొని వచ్చి మన రాష్ట్రంలోఅదే మందును రెండు వంద రూపాయలు అమ్ముతున్నారని,నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందినాయని, ప్రతి కుటుంబం యొక్క జీవన స్థితిగతులు అస్తవ్యస్తంలోకి మారిపోయాయని, సభా ముఖముగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విడవలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చెముకుల శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి చెమ్మకుల కృష్ణ చైతన్య, బుచ్చి మండల కన్వీనర్ ఎం.వి. శేషయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, స్థానిక తెలుగుదేశం నాయకులు, పాపారావు, కరటిక మల్లికార్జున, ఇమామ్ భాష, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవమైన జిల్లా ఎన్జీవోల అసోసియేషన్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా ఏపీ ఎన్జీవోల అసోసియేషన్ జిల్లా ఎన్నికలు శుక్రవారం నెల్లూరులోని యన్జీఓస్ భవనం నందుప్రారంభమయ్యాయి. జిల్లా కార్యవర్గానికి 15 పోస్టులు వున్నందున 15 పోస్టులకు 15 నామినేషన్లు రావడం జరిగిందిదీంతో జిల్లాఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికలఅధికారి గుంటూరు జిల్లాఅధ్యక్షులు గంటశాల శ్రీనివాసరావు తెలియచేశారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గంను ఈ క్రింద తెలిపారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మన్నేపల్లి. పెంచలరావు వైద్య ఆరోగ్య శాఖ అసోసియేట్ అధ్యక్షులుగా నందిమండలం ఆంజనేయ వర్మ,వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఈ కరుణమ్మ,వైద్య ఆరోగ్య శాఖ యస్.మధు,వైద్య ఆరోగ్య శాఖ యస్.శ్రీధర్ రావు అగ్రికల్చర్, ఏ వి కృష్ణ కుమార్ ఇరిగేషన్ శాఖ, జిల్లా కార్యదర్శి నాయుడు.వెంకటస్వామి ఇరిగేషన్ శాఖ, జి.రామకృష్ణ ఇరిగేషన్ శాఖ, జిల్లా సంయుక్త కార్యదర్శులు యన్. గిరిధర్, ఈ.విజయకుమార్ కే.రాజేంద్రప్రసాద్,యల్. పెంచలయ్య మహిళా సంయుక్త కార్యదర్శి జి.సువర్ణ గార్లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా కృష్ణారెడ్డి,అసిస్టెంట్ ఎలక్షన్ అధికారి సతీష్ కుమార్ జిల్లా లోని 15 తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట లోనీ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహంతుల్లా నాయబ్ రసూల్, అమ్మజాన్ వారి దర్గాను తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లా సందర్శించారు. దర్గాకు వచ్చిన చైర్మన్ ను ఘనంగా ఆహ్వానించారు. శ్రీ హజరత్ అమ్మాజీల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమాధులపై గలేఫులు పూల దుప్పట్లు కప్పారు. దర్గా పీఠాధిపతి ఎస్కెఐ ఎస్ జిఎస్ హాఫీజ్ పాషా ఆయనతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. శ్రీ హజరత్ వారి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లాకు పీఠాధిపతి ఇచ్చారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

మండల అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దాం: ఎంపీపీ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా పనిచేయాలని మండల అధికారులను స్థానిక మండల అధ్యక్షురాలు మూలే పద్మజ పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అవి పరిష్కరించడంలో అధికారులు చొరచూపాలన్నారు. విద్యుత్ స్తంభాలు నూతన లైన్లు పాత లైన్లు రిపేరు చేయడంలో విద్యుత్ అధికారులు అలసత్వం వహిస్తున్నారు అని అన్నారు. పలు గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని కోరారు. స్థానిక జడ్పిటిసి మోదీ ఆంజనేయులు మాట్లాడుతూ అప్పసముద్రం గ్రామానికి మండల నిధుల ద్వారా రోడ్డు నిర్మించాలని కోరారు. పలు గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామాల్లోని సమస్యలను మండల సమావేశంలో వివరించారు. స్పందించిన అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ తాసిల్దార్ నాసా శ్రీనివాసులు రెడ్డి ఎంఈఓ షేక్ మస్తాన్ వలి జిల్లా కో ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ మండల కో ఆప్షన్ నెంబర్ సుభాని ఎంపిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్



విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్‌గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరిని ప్రజలు అభినందించారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: క్రీడా మైదానాలు ప్రైవేటీకరణ ఆపాలి, పేఅండ్ ప్లే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కండె కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ క్రీడ మైదానాలు స్టేడియం లను, ఇండోర్ స్టేడియాలను స్విమ్మింగ్ పూల్స్, జిమ్ సెంటర్లను పేఅండ్ ప్లే పేరుతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకి ఇవ్వడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే క్రీడా మైదానాలను ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ అధ్యక్షులు వంగదారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు దేవతాటి సతీష్, కోశాధికారి డబ్బుగుంట శ్రీనివాసులు డివైఎఫ్ఐ కార్యదర్శి వర్గ సభ్యులు దేవతాటి రాజా, గౌని చైతన్య, షేక్ ఖాజా బాబు, రూరల్ కమిటీ సభ్యులు దాకా తరుణ్ నాయకులు దేవా డివైఎఫ్ఐ మాజీ నాయకులు కిన్నెర కుమార్, అనిల్ కుమార్ దేవతాటిసంపత్ కుమార్, షేక్ కాలేశా డివైఎఫ్ఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: స్థానిక 12వ డివిజన్ పెద్ద చెరుకూరు, ఎస్టీ కాలనీలో కాలువలు మరియు రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలకసంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 20 లక్షల రూపాయల సచివాలయ నిధులతో 10 లక్షల రూపాయలతో డ్రైను, 10 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని వారికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ స్థానిక నాయకులు, ప్రజలు, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని ఈస్ట్ పోలినేనిపాలెం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఫిజిక్స్ బోధించుటకుఅధ్యాపక పోస్టులకు ధరకాస్తు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జె. గోవర్ధిని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోవర్ధిని మాట్లాడుతూ కేజీబీవీలో ఒక ఫిజిక్స్ పోస్టులు ఖాళీగా ఉన్నదని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోధించుటకు ఉపాధ్యాయుని కావాలని, ఈ పోస్టుకు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోస్ట్ కు అర్హత డిగ్రీతో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2022-23విద్యాసంవత్సరానికి గెస్ట్ ప్రాతిపదికన గంటల ప్రాతిపదికన కింద ఆపాయ్మెంట్ చేయటం జరుగుతుందని అన్నారు. పైన తెలిపిన పోస్టులకు అర్హతలు గల మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాఠశాల పనివేళలలో ఈస్ట్ పోలినేనిపాలెంలోని కేజీబీవీని లో సంప్రదించాలని అన్నారు. డెమోకు సోమవారం లోపు హాజంవ్వాలని ప్రిన్సిపల్ ఈ సందర్భంగా తెలియజేశారు.

డిగ్రీ విద్యార్థులకు చివరి అవకాశం

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వావిద్యాలయం పరిధిలో జరిగే మొదటి, మూడవ మరియు ఐదోవ సెమిస్టర్లలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన 2015-2018 మరియు 2016-2019 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన విద్యార్థులందరు, ఈ డిసెంబర్ -2022 న మొదటి, మూడవ మరియు ఐదోవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులకు జరగబోవు పరీక్షలతో పాటు వ్రాసుకొనుటకు విశ్వావిద్యాలయ యాజమాన్యము చివరి అవకాశం కల్పించటం జరిగింది. కావున విక్రమ సింహపురి పరిధిలో 2015-2018 మరియు 2016-2019 విద్యా సంవత్సరం పూర్తి చేసి డిగ్రీ ఉత్తీర్ణత సాధించలేకపోయిన మొదటి, మూడవ మరియు ఐదోవ సెమిస్టర్ విద్యార్థులందరు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వావిద్యాలయ పరీక్షల నిర్వహణధికారి డా. ఆర్. ప్రభాకర్ గారు తెలిపారు. ఇతర వివరాల కొరకు మీ కాలేజీ ప్రిన్సిపాల్ గారిని సంప్రదించాలన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు:ప్రసన్న కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కోవూరు: వైసీపీ ప్రభుత్వం లో పార్టీలు కు అతీతంగా నే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత వైస్ జగమోహన్ రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. లేగుంటపాడు గ్రామంలో గడప గడప ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగాశుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో రాజకీయాలు కు, కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ ఫలాలతోపాటు, అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. కోవూరు నియోజకవర్గం వర్గంలో లేగుంటపాడు, నరసాపురం, గుండాలమ్మ పాలెం గ్రామాల్లో టీడీపీకి మెజారిటీ ఓట్లు గతములో వచ్చి నప్పటికీ.16కోట్లు రూపాయలను సంక్షేమ పథకం లు ఇచ్చామని ఇప్పటి అయినా జగన్ చెప్పిన మాట, ఎలా ఉందొ గ్రహించి ఇప్పుడు ప్రజలు ఈ గ్రామాల్లో వైసీపీ పట్ల మంచి ఆదరణ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి. డిఎల్‌డిఏ చైర్మెన్ విజయకుమార్. ఏఎంసీ చైర్మెన్ పచ్చిపాల రాదయ్య. జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ పార్వతి. ఏఏబి చైర్మెన్ నీలపరెడ్డి ప్రసాద్ రెడ్డి. నాయకులు గుణపాటి ప్రసాద్ రెడ్డి. ఆర్గానిక్ అధినేత భూపేష్ రెడ్డి ఎంపీడీఓ శ్రీహరి. తహసీల్దార్ పద్మజ, వివిధ శాఖ అధికారులు. సీఐ రామకృష్ణ రెడ్డి ఎస్ఐ వెంకటేశ్వర్లు రావు నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డివైస్ ఎంపీపీ నం సింహులు రెడ్డి. మహేష్. క్యాటరింగ్ చంద్రయ్య. సచివాలయం సిబ్బంది వాలంటీర్స్‌లు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించడం అందరి బాధ్యత

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని నెల్లూరు జిల్లా పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. చెన్నైలో ఉన్న వెలినేని వెంకటేష్, పల్లవిల కుమార్తె, కుమారి లక్ష్మీ ప్రియా జన్మదినం సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుజ బుజ నెల్లూరులోని వయో వృద్ధుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమము జరిగినది. ఈకార్యక్రమంలో పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబాలకు మారడంతో వృద్ధుల జీవితాలు అయోమయంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదరించాలని, కుటుంబం నుండి బయటికి పోకుండా చూడవలసిన బాధ్యత ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అనుముల జయప్రకాశ్, లక్ష్మీప్రియ అమ్మమ్మ జె.పార్వతి, శైలమ్మ, పి.ఎం.పి నాయకులు జి.శేషయ్య డి.శ్రీనివాసులు, భీమ, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందించిన వాలంటీర్

విశాలాంధ్ర-మర్రిపాడు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ ప్రశంసలు అందుకుంటోంది. వాలంటీర్లు చేస్తున్న సేవలపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వ్యవస్థ పనితీరుకు వాలంటీర్ కల్యాణి ఉదాహరణగా నిలిచింది. పూర్తి వివరాలు లోకి వెళితే మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి సచివాలయం పరిధిలో పనిచేస్తున్న నల్లబోతుల కల్యాణి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ఓ వృద్ధురాలు ఎద్దుల కొండమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె కోడలు ఎద్దుల లక్ష్మమ్మ ఆమె యోగక్షేమాలు చూసుకుంటూ అక్కడనే ఉంది. లక్ష్మమ్మ కు వితంతు పెన్షన్ వస్తుంది ఇద్దరు పింఛను దారులు అక్కడే ఉండటంతో పింఛన్‌కు సంబంధించి ప్రభుత్వ తాజా నిబంధనల ప్రకారం ఏ నెల పింఛన్ ఆ నెలలోనే తీసుకోవాలి. లేకపోతే వృధా అవుతుందని తెలిసి పేదవారు అందులోని అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆగిపోకూడదని వంద కోలోమీటర్లు ప్రయాణించి నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో వారికి శుక్రవారం పింఛన్ అందజేశారు. వాలంటీరు కల్యాణి చూపిన చొరవను పలువురు అధికారులు, స్థానికులు అభినందించారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తనకు వంద కిలోమీటర్లు దూరం వచ్చి పింఛన్ అందించిన వాలంటీర్ నల్లబోతుల కల్యాణికి ఎద్దుల కొండమ్మ,కోడలు ఎద్దుల లక్ష్మమ్మ, కుమారుడు శివ, తమ్ముడు మేకల శేఖర్,బంధువులు ధన్యవాదాలు తెలిపారు.

గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో దువ్వూరు బాలచంద్రారెడ్డి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: సూళ్లూరు పేట చెంగాళమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నేపథ్యంలో కోవూరు ఇంచార్జ్‌గా పరిశీలించి నెల్లూరు లోని కోవూరు నియోజకవర్గం లెగుంటపాడు నందు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దువ్వరూ బాలచంద్ర రెడ్డి గారితో పాటు సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మెన్ శ్రీమంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతువిభాగం సెక్రటరీ కళాత్తూరు రాంమోహన్రెడ్డి,సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి,ఓడూరు రమణరెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్ రెడ్డి, తిరుమూరు రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ డిఎస్పీకి బిజెపి ఓబీసీ మోర్చా అభినందనలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో నెల్లూరు నగరంలో ఎస్సైగా,సిఐగా అనేక సంవత్సరాలు పనిచేసి లాఅండ్ ఆర్డర్ను తనదైన శైలిలో సక్రమంగా నిర్వహించారని విద్యార్థి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే ప్రస్తుతం డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఉద్యోగ బాధ్యతలు అంతకన్నా మిన్నగా నిర్వహించి అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందాలని అందరినీ సమదృష్టితో చూస్తూ పేదలు అభాగ్యులకు వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు. పై కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంజం పెంచల ప్రసాద్, ఓబీసీ నాయకులు చిలుక.ప్రవీణ్ కుమార్, కే.బాలకృష్ణ, శివ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. భవదీయ ముక్కు.రాధాకృష్ణ గౌడ్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు.

అయ్యప్ప ఆలయంలో ఘనంగా మండల పూజలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం వేదయపాలెం లో వేంచేసి ఉన్న స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం కార్తీక మాస మండల పూజల సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి మండల పూజలు ఘనంగా నిర్వహించారు. కేరళ కు చెందిన ఆలయ తంత్రి నారాయణ నంబుద్రి, మేల్ శాంతి రామన్ తిరుమేని, రామచంద్ర బట్టు, సత్యనారాయణల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి తొలుత ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం ,ఉష పూజ ,శివేలి ఉత్సవం, శ్రీ స్వామివారికి నవ కాభిషేకం, ఉచ్చ పూజ, శ్రీ స్వామివారి ప్రాకార శివేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాల పూజ ,శివేలి ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం పూజలు నిర్వహించగా మండల పూజలకు కత్తి మోహన్ రావు విజయలక్ష్మి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కేజీ శంకర్, బట్టేపాటి నరేందర్ రెడ్డి, కత్తి మోహనరావు, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి, ముంగమూరు కృష్ణ చైతన్య రెడ్డి ,పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమంపై నాయకులకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, వేంకటగిరి నియేజక వర్గ ఇ న్చార్జి కురుగొండ్ల రామకృష్ణ అద్వార్యాన వెంకటగిరిలో ఎస్ ఆర్ ఎల్ కళ్యాణ మండపం నందు మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, క్ల స్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇ న్చార్జిలు,బూతు కన్వీనర్లు, మరియు నియేజక వర్గ ముఖ్య నాయకులతో, పార్టీ అఫీషయ ల్ టీం తో శుక్రవారం ఇదేం కర్మ- మన రాష్ట్రానికి "అనే కార్యక్ర మం పై అవగాహన సదస్సు ని ర్వహిచడం జరిగిందని రాపూ రు మండల తెలుగుదేశం అధ్య క్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి తెలియజెసారు.ఈ కార్యక్రమం లో రాపూరు మండలం నుండి పార్టీ అధ్యక్షులు దందోలు వెంక టేశ్వర్ల రెడ్డి, తిరుపతి పార్లమెం టు ప్రతినిధి మరియు రాపూరు క్లస్టర్-4ఇన్చార్జినువ్వుల శివరామకృష్ణ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగల్ల రత్నయ్య ,తిరుపతి పార్లమెంటు మైనారిటీ ఉపాధ్య క్షులు షేక్ ముక్తార్, రాపూరు మండల మహిళా అధ్యక్షురా లు రమణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచల య్య, మండల తెలుగుయువత అధ్యక్షులు లక్కాకుల భాస్కర రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్ కంటే రమణయ్య ,మరియు అన్ని యూనిట్ ఇన్చార్జీలు, బూతు కన్వీనర్లు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

21 లోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 21 లోగా శాశ్వత గృహ నిర్మాణం పథకం కింద నిర్మిస్తున్నాయి ఇళ్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బ్రహ్మదేవుని పంచాయతీలో నిర్మిస్తున్న 113 ప్లాట్ల లేఔట్ ను ఆయన పరిశీలించారు. పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, ఇన్నేళ్ల గేయే లెవెల్ లో ఉన్నాయో హౌసింగ్ ఏ ఇ సుబ్రమణ్యంను అడిగారు. వెంటనే ఆయన స్పందిస్తూ మొత్తం 113 ఇల్లు ఈ లేఔట్ లో ఉన్నాయని, అందులో 17 ఇల్లుకు స్లాబ్ వేయడం జరిగిందని, మరో 17 ఇల్లు ఉన్నాయని, 77 ఏళ్లకు బేస్మెంట్ లెవల్ నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో గృహ నిర్మాణాలను ప్రారంభించాలని ఆలోచనలు ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరు ప్రతిఘటన ఇల్లు నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. పక్కనే నీళ్ల నిల్వను చూసి దానిని కూడా లెవలింగ్ చేసి ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ బాబు, ఎండిఓ ఇంచార్జ్ లక్ష్మణ రావు, స్థానిక నాయకులు మస్తాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే ప్రయాణం నరకం-ప్రభుత్వం చొరవచూపాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర-మర్రిపాడు: అసలే ఇరుకైన రోడ్డు అడుగడుగునా గుంతలు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది.మార్జిన్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎక్కడ. ఏంటి అనుకుంటున్నారా వివరాల్లోకి వెళ్ళితే నందవరం నుంచి ఉదయగిరి వైపు సుమారు 55 కిలోమీటర్లు రోడ్డు అడుగడుగునా దెబ్బతిని గుంతలమయం అయింది. చుట్టుపక్కల గామాలను కలిపే ప్రధానమైన రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. నందవరం, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు, చినమాచానూరు, పోలిరెడ్డిపల్లి, నందిపాడు గ్రామాల మధ్య పరిస్థితి దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వున్న ఒక్క సింగిల్ రోడ్డు మార్జిన్లు దెబ్బతిని ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయానాలు చేస్తున్నామం టున్నారు. ప్రయాణికులు 20 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని గోతులతో వాహనాలు పాడైపో తున్నాయి వాహనదారులు అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాత్రి వేళలో అత్యవసర ప్రయాణాలు చేయడానికి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చినుకు పడితే ఈ రోడ్డు పై ప్రయాణించలంటే నరకప్రాయం గా తయారయందని దీంతో ప్రమాదాలు జరిగి ఆస్కారం ఉందని వాహనదారులు,ప్రజలు తెలుపుతున్నారు. డబుల్ రోడ్డు కోసం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ప్రధాన పట్టణాలకు వెళ్ళదానికి ఎక్కువ సమయం పడుతుందంటున్నారు. ఆరు నెలల నుంచి వెంకటాపురం రిజర్వాయర్ కోసం గ్రావెల్ మట్టి తరలిస్తున్న టిప్పర్ల వల్ల రోడ్డు అధ్వానంగా తయారుఅయిందన్నారు. అక్కడక్కడ గోతుల్లో కొందరు తాత్కాలికంగా నల్లరేగడి మట్టి పోయడం తో వాహనాలు జారి పోతున్నాయని ప్రభుత్వం చొరవచూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్కులు కావాలంటే గదిలోకి రావాలంట!

నక్షత్ర పాఠశాలలో కీచక పర్వం -ఎనిమిదో తరగతి విద్యార్థినికి పాఠశాల కరస్పాండెంట్ వేధింపులు

నిద్ర మాత్రలు మింగిన విద్యార్థిని -తల్లిదండ్రుల ఆగ్రహం

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగరంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కామాంధులకు నిలయాలుగా మారాయి. ఆడపిల్లలను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కొత్తూరు లోని ఓవెల్ 14 పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పై లైంగిక దాడి ఘటన మరువక ముందే నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని నక్షత్ర పాఠశాలలో మరో కీచక పర్వం వెలుగు చూసింది. ఓవెల్ 14 స్కూల్లో పాఠశాల సిబ్బంది బాలికపై లైంగిక దాడి చేస్తే నక్షత్ర స్కూల్లో కరస్పాండెంట్ జీవన్ ఓ బాలికను వేధించాడు. దీంతో ఆ బాలిక నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసింది. వివరాలిలా ఉన్నాయి. నక్షత్ర స్కూల్లో ఓ బాలిక ఆమె సోదరుడు చదువుతున్నారు. ఆ బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. అయితే ఆ బాలిక చదువులో కొద్దిగా వెనకబడి ఉంటుంది. దీనిని అలుసుగా తీసుకొని నక్షత్ర పాఠశాల కరస్పాండెంట్ జీవన్ ఆ బాలికను లైంగికంగా వేధించసాగాడు. మార్కులు తక్కువ వస్తే ఇంట్లో తల్లిదండ్రులు మందలిస్తారని భయపడుతోంది. దీనిని అవకాశంగా తీసుకొని పాఠశాల కరస్పాండెంట్ జీవన్ ఆమెను గదిలోకి రావాలని తరచు వ్యాన్ డ్రైవర్ మహేష్ చేత చెప్పిస్తుండేవాడు. వారి బాధలు తట్టుకోలేక ఆ బాలిక శుక్రవారం నిద్రమాత్రల మింగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె నిద్ర మాత్రలు మింగిన విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి ప్రథమ చికిత్స చేసి విషయం ఏమిటని ఆరా తీశారు. దాంతో ఆ బాలిక కన్నీరు మున్నీరుగా విలపించి పాఠశాలలో జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో ఆ బాలిక తల్లిదండ్రులు బంధువులు పాఠశాల పై దాడి చేసి కరెస్పాండెంట్ జీవన్ ను నిలదీశారు. తాను చేసిన వికృతి కేసులు బయటకు తెలిసి పోవడంతో కరస్పాండెంట్ జీవన్ పాఠశాల నుంచి ఉడాయించేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన బాధితురాలి తల్లి కరస్పాండెంట్ కారు ముందు కూర్చొని కదలనీయలేదు. బాలికను వేధిస్తున్న కరస్పాండెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రాష్ట్రానికి పట్టిన ఖర్మ వదిలించండి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్రానికి పట్టిన ఖర్మ కర్మను వదిలించాలని ప్రజలకు స్థానిక మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు శుక్రవారం ఇదేమి కర్మ ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రజల పాలిట శాపంగా మారి ప్రజలను పీడిస్తుందన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని ఎంటాయని నిరుపేద మధ్యతరగతి ప్రజలు అనేక కష్టనష్టాలు భరిస్తూ ఇదేమి ఖర్మ రా అని తల్లడిల్లి పోతున్నారు అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నిర్మించిన 22 లక్షల పక్కా గృహాలకు వైసిపి పార్టీ రంగులు వేసి కనీసం లబ్ధిదారులకు పంచకపోవడంతో ప్రజలు ఇదేమి ఖర్మాని అంటున్నారని ఉద్యమ చేశారు మద్యాన్ని అంచలంచలుగా నిషేధిస్తానని అధికారంలోకి వచ్చి మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై వారిస్తూ 45 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సొంత ఖజానాకు మళ్ళించుకుంటున్నాడని విమర్శించారు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే ఒక జగన్మోహన్ రెడ్డి అని అన్నారు మాజీ శాసనసభ్యులు ఖమ్మం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రజల కోస ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదే విధంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనారంజకమైన సంక్షేమ పథకాలతో అభివృద్ధితో ప్రజలను ఆదుకున్నారని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ముఖ్యంగా అన్నా క్యాంటీన్లు పేదవాడి పట్టడంతో కడుపు నింపేయమని అవి మూసి జగన్మోహన్ రెడ్డి పేదల కడుపుపై కొట్టారని విమర్శించారు రాష్ట్రాన్ని పట్టిన చీడ పీడను వదిలించాలని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. మొదటగా రంగనాయకుల స్వామి దేవాలయం నుంచి పంచాయతీ బస్టాండు ఇందిరా కాలనీ హరిజన పాలెంలో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ చింతబోయిన బయన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పున్నబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాకి శ్రీనివాసులు రైతు నాయకులు బొజ్జ నరసింహులు బిసి మండల అధ్యక్షులు బడబాగ్ని నరసింహారాజు ఎస్సీ సెల్ నాయకులు నల్లి పోగు రాజా మహిళా నాయకురాలు అరుణమ్మ సప్పిడి రామ్మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు శుక్రవారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా జగనన్న పచ్చ తోరణం లో భాగంగా అదాని కృష్ణపట్నం పోర్టు లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క లను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహిత్ శకావత్ అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, అశోక్ కుమార్ మిశ్రా, వేణుగోపాల్ రెడ్డి ,హెచ్ ఆర్ డీజీఎం శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ సిహెచ్ రాజశేఖర్, ఫైనాన్స్ హెడ్ శ్రీకాంత్, వివిధ విభాగాలు హెచ్వోడీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ :అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నెల్లూరు రూరల్ మండలం, సౌత్ మోపూర్ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్, లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సౌత్ మోపూర్ గ్రామంలోని రచ్చబండ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రైతులకు నీరు పుష్కలంగా ఉన్న పంటలు వేసే పరిస్థితిలో లేరని గిట్టుబాటు ధర లేక విలవిల్లాడుతున్నారని రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయి అని అన్నారు. రూరల్ నియోజకవర్గం లో ఎవరు వ్యాపారం చేయాలన్నా ఇల్లు కట్టాలన్న ఆఖరికి ఎవరైనా పెళ్లిళ్లు చేసుకోవాలన్న శ్రీధర్ రెడ్డికి లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నెల్లూరు రూరల్ లో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కేవలం నాటకాలు చేయడానికి మాత్రమే పనికొస్తాడని అన్నారు. ఆడవారిని మోసం చేయడంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే నెంబర్ వన్ స్థానంలో ఉంటారని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అరాచకాలకు బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని వారి తాటాకు చొప్పులకు త్వరలో స్వస్తి పలుకుతామని అన్నారు. వైసీపీ నాయకుల వల్ల తమకు ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని తమ కష్టాల్లో బాధల్లో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జెన్నీ రమణయ్య, నేలబల్లి భాస్కర్ రెడ్డి, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, రాజా నాయుడు, గంగాధర్, పముజుల ప్రదీప్, సుధాకర్ గౌడ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకలా పవనన్న ప్రజాబాట

విశాలాంధ్రబ్యూరో, నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 200వ రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత నెల్లూరు నగరం బోసుబొమ్మ కూడలి వద్ద గుమిగూడిన జనసేన పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి కేతంరెడ్డి సర్వమత ప్రార్థనలు జరిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోసుబొమ్మ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేకపోవడంతో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటించిన అనంతరం ఆత్మకూరు బస్టాండ్ వైపు కదిలారు. ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జిలో ఎటువంటి వర్షం లేకపోయినా కూడా మోకాల్లోతు డ్రైనేజీ నీరు ఉండడంతో ఆ నీటిలోనే నాయకులు, కార్యకర్తలు నడిచి పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ క్రమంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద వ్యాపారం నిర్వహించే పలువురు పూల వర్తకులు అభిమానంతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి పై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పవుజెని చంద్రశేఖర్ రెడ్డి కాకు మురళీ రెడ్డి సారథి కనకేశ్వర్ రావు కార్తిక్ హేమంత్ రాయల్ ప్రభాకర్ జీవన్ రాము వర ప్రసాద్ వినయ్ జాఫర్ శ్రీకాంత్ చరణ్ తేజా సియోన్ పవన్ సుజన్ సింగ్ వీర మహిళలు ఝాన్సి సునందా సృజనా కుసుమా జాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బిసి చైతన్య సమితి మండల అధ్యక్షులుగా సత్యనారాయణ

విశాలాంధ్ర- ఉలవపాడు: ఉలవపాడు మండల బీసీ చైతన్య సమితి మండల అధ్యక్షులు గా బడితల బాల వెంకట సత్యనారాయణను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సమితి అధ్యక్షులు రమణయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి తనపై ఉంచిన నమ్మకంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండలంలో అత్యధిక జనాభా కలిగి సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడివున్న బీసీల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు .మండల అధ్యక్షులుగా సత్యనారాయణ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మండల సర్వసభ్య సమావేశంలో వైసిపి నాయకులు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల సర్వే సభ్య సమావేశం స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం జరిగింది సమావేశానికి వైసిపి నాయకులు హాజరయ్యారు.మండల సమావేశానికి జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులు మండల అధికారులు మాత్రమే హాజరవ్వాల్సిఉండగా కొంతమంది వైసిపి నాయకులు హాజరై మండలంలో జరుగుతున్న పనులపై జరగవలసిన పనులపై అధికారులను నిలదీశారు. కొంతమంది అధికారులు సమావేశంతో సంబంధంలేని వైసిపి నాయకులు తమని ప్రశ్నించడం ఏమని చెవులు కోరుకున్నారు.మండల సర్వసభ్య సమావేశానికి సంబంధంలేని ఓ పార్టీ నాయకులను ఎలా అనుమతిస్తారని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రానున్న మండల సర్వసభ్య సమావేశానికి ఆ పార్టీకి సంబంధించిన నాయకులను హాజరు కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఎస్టీయూ ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో వున్న హామీల అమలులో వైఖరికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్టీయూ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జరిగే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాజమనోహర్, ఏడుకొండలు పిలుపునిచ్చారు.

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం పరిపాలన

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోందని మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని పెద్దచెరుకూరులో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. సచివాలయాలకు విడుదల చేసిన 20 లక్షల రూపాయల నిధులతో పది లక్షలతో డ్రెయిన్ నిర్మాణం, మరో 10 లక్షలతో రోడ్డును నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రూరల్ నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలి పారు. ఆయనకు ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో వెలసియున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం శరణ ఘోషణల మధ్య ఉదయం 5 గంటలకు గణపతి హెూమముతో గురుస్వాములచె మాలధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్నారు. స్వాములకు ఇరుముడి కార్యక్రమము నిర్వహిస్తూన్నారు. రాత్రి బిక్ష ప్రసాదం వితరణలో ఉభయదాతలు మధ్యాహ్నం కూరాకు రత్నయ్య కొండమ్మ,కూరుకు వరప్రసాద్-లీలావతికుటుంబ సభ్యులు నిర్వహించగా, రాత్రి బిక్షప్రసాదం హరిచంద్రా రెడ్డి-సరిత కుటుంబ సభ్యులు బిక్ష ఉభ యదా తలుగా వ్వవహరించా రు. స్వాములకు,భక్తులకు ఆలయ కమిటి సభ్యులు,అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు.

సీఐటీయూ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో 11వ మహాసభ వాల్ పోస్టర్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 11,12 తేదీలలో ఆత్మకూరులో జరిగే 11వ సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలనీ తెలుపుతూ మర్రిపాడు బస్టాండ్ సెంటర్ లో సీఐటీయూ మండల నాయకులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు.మహాసభలకు కార్మికులు అందరు తరలిరావాలని సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి బత్తల రత్తయ్య మాట్లాడుతూ జిల్లా సీఐటీయూ 11వ మహాసభకు మండలం నుంచి అన్ని రంగాల కార్మికులు తరలిరావాలని కార్మికుల కష్టాలు ఈ మహాసభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయటానికి ఈ మహాసభ చక్కటి వేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా, సూర్యనారాయణ, జాన్సన్ పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన గునుకుల

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: మెగా అభిమానుల రథసారథి జనసైనికుల వారిది జనసేన పార్టీ పిఏసి మెంబర్ నాగ బాబుని వారి నివాసంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలిసి కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని రానున్న ఎన్నికల కోసం మరింత కష్టపడి పని చేయాలని,జనసైనికుల్లో బలాన్ని నింపి పార్టీ గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసే విధంగా ప్రణాళికలు అయ్యేటట్టు అందరూ కలిసి పని చేసి జనసేన పార్టీని అధ్యక్షులు ాపవన్ కళ్యాణ్ గారిని గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.